క్లుప్తంగా

మల్లేశ్వరరావుకు అభినందనలు



మల్లేశ్వరరావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నేతలు

గంగవరం : రంపచోడవరం జిల్లా విద్యాశాఖాధికారిగా పదోన్నతి పొందిన మండల విద్యాశాఖాధికారి వై.మల్లేశ్వరరావుకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లేశ్వరరావును యూటీఎఫ్ జిల్లా కోశాధికారి కె.కృష్ణ, మండల యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు రఘుబాబు, రాంబాబు, పలువురు ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ మల్లేశ్వరరావుని కలసి అభినందనలు తెలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఉపాధ్యాయుడి మృతికి సంతాపం



చిన్నారావు (ఫైల్)

రాజవొమ్మంగి: మండలంలోని అనంతగిరి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు దూళి చిన్నారావు (52) ఆకస్మిక మృతికి యూటీఎఫ్, ఎస్టీయూ ఉపాధ్యాయులు సంతాపం వ్యక్తం చేశారు. చిన్నారావు అనారోగ్యంతో కాకినాడలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. మండలంలోని పలు పాఠశాలల్లో పనిచేసిన ఆయన ఇటీవలే సామర్లకోటలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోతన్న పాఠశాలకు బదిలీ అయ్యారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి (1992) అయిన చిన్నారావు మృతికి సహచరులు, తదితరులు సంతాపం తెలిపారు.

రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ రామకృష్ణ

జి.మాడుగుల: మండలంలో పాలమామిడి పంచాయతీ కేంద్రంలో సోమవారం ఉపాధి హామీ పథకంలో మట్టి రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ సురభంగి రామకృష్ణ ప్రారంభించారు. గ్రామంలో వెయ్యి మీటర్లు మట్టి రోడ్డు నిర్మాణానికి ఉపాధి హామీ పథకం కింద రూ.5లక్షలు మంజూరైనట్టు చెప్పారు. మాజీ సర్పంచ్ భాస్కరరావు, వీఆర్పీలు కె.జ్యోతి, వలంటీర్ పి.అంజిబాబు, యు.గణపతి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



రాజవొమ్మంగిలో యువకులకు వాలీబాల్ కిట్ అందజేస్తున్న శివప్రసాద్

రాజవొమ్మంగి: మండల కేంద్రంలో నేను సైతం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు కె.శివప్రసాద్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక యువకులు, క్రీడాకారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలన్నారు. క్రీడలతో శరీర ధారుడ్యాన్ని పెంపొందించుకోవచ్చని, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. సంస్థ చేపడుతున్న పలు కార్యక్రమాలను వివరించారు. గ్రామస్తులకు ఏ అవసరమైనా తనను సంప్రదించాలని తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా యువతకు వాలీబాల్ కిట్‌లు అందజేశారు. కిషోర్, సాయి, రాజు, చందు, నాగేంద్ర, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు



డ్రాయింగ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

దుంబ్రిగుడ: మండలంలోని శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాల్లో భాగంగా సోమవారం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖా గ్రంథాలయాధికారి శెట్టి సునీత మాట్లాడుతూ విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు త్వరలో బహుమతులు అందజేస్తామన్నారు.

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

- ఘనంగా పర్యావరణ దినోత్సవం
- వాడవాడలా ర్యాలీలు, అవగాహన సదస్సులు

సాక్షి,పాడేరు: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జిల్లాలోని అన్ని మండలాల్లోను సోమవారం ఘనంగా నిర్వహించారు. పాడేరు, చింతపల్లి, రంపచోడవరం, చింతూరు అటవీ డివిజన్‌ల పరిధిలో అటవీశాఖ ప్రపంచ పర్యావరణ దినోత్సవంతో మొక్కలు నాటే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టింది. విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా పలువురు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను వివరించారు. విస్తృతంగా మొక్కలు నాటాలన్నారు. మొక్కల పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. పోడు వ్యవసాయానికి దూరంగా ఉండాలని సూచించారు. ఇంటి పెరట్లో మొక్కలు నాటాలని, భూగర్భ జలాల పరిరక్షణకు నీటి గుంతలు తవ్వుకోవాలన్నారు. ప్లాస్టిక్, పాలిథిన్ వస్తువులు అరికట్టాలన్నారు. పర్యావరణహిత జీవన విధానాన్ని అలవర్చుకొని రానున్న తరాలకు మంచి ఆరోగ్య వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు.

- పాడేరులోని డిఎఫ్‌వో వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో పలు కళాశాలలకు చెందిన ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు పాడేరులో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీకళాశాల, జూనియర్ కళాశాలల్లో ప్రిన్సిపాళ్లు చిట్టబ్బాయి, రమాదేవిలు, అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.

అరకులోయ రూరల్: ప్రభుత్వ ఐటీఐలో అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అటవీశాఖాధికారి శ్రీనివాసరావు, అధికారులు పోతురాజుపడాల్, భాస్కర్‌రావు, కృష్ణంనాయుడు, ఉదంగి, రామచంద్ర్‌రావు, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని కోర్టు ఆవరణలో లాయర్లు మొక్కలు నాటారు.



పాడేరు డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్ చిట్టబ్బాయి, అధ్యాపకులు, విద్యార్థులు

అనంతగిరి: చిలకలగెడ్డ చెక్‌పోస్టు వద్ద అటవీశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి మొక్కలు నాటారు. రేంజర్ దుర్గాప్రసాద్, సిబ్బంది సత్యం, సీతారాం, శ్రీహరి, కో–ఆప్షన్ సభ్యుడు మదీనా తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: స్థానిక గురుకుల కళాశాలలో అటవీశాఖ రేంజ్ అధికారి బి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. సెక్షన్ అధికారి ఎస్. సుజశ్రీ, జీసీసీ మేనేజర్ పి.గాసి, పర్రెడ సర్పంచ్ చెండా రవిశంకర్, వైస్ సర్పంచ్ గంగాధరం, బీట్ ఆఫీసర్లు అనూష, సాయి చరణ్, కళాశాల వార్డెన్ వాసుదేవరావు, అటవీ శాఖ సిబ్బంది నీలకంఠం, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



అరకులోయలో ర్యాలీ చేస్తున్న అధికారులు తదితరులు

ముంచంగిపుట్టు: స్థానిక ఫారెస్టు కార్యాలయం ఆవరణలో ఎంపీపీ అరిసెల సీతమ్మ మొక్కలు నాటారు. వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ఫారెస్టు రేంజర్ వెంకయ్య చౌదరి, మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, డీఈవో చెల్లయ్య, ఏఎస్ఐ తిరుపతిరావు, సర్పంచ్‌లు నరసింగరావు, ధనియా, ఫారెస్టు సెక్షన్ అధికారి నారాయణ, బీట్ ఆఫీసర్లు రుక్మిణి, వెంకట్ రాజు, శ్రీను, రామారావు, నేతలు జయదేవ్, శ్రీను, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: స్థానిక అటవీశాఖ కార్యాలయం ఆవరణలో మండల పరిషత్ ఏవో అప్పలరాజు, ఫారెస్ట్ సెక్షన్ అధికారి శ్రీరాములు, సర్పంచ్ హనుమంతరావు మొక్కలు నాటారు. మండల పార్టీ అధ్యక్షుడు మత్స్యకొండంనాయుడు, ఎఫ్‌బీవోలు అప్పన్న, సంధ్యారాణి, దినేశ్వరి, మాధవి, సమర సతసేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ మత్స్యరాజు, నాయకుడు దేముళ్లు, వీఆర్వో సుభామణి తదితరులు పాల్గొన్నారు.



చిలకలగెడ్డ చెక్‌పోస్ట్ వద్ద మొక్క నాటుతున్న ఎంపీపీ శెట్టి నీలవేణి

రంపచోడవరం: మండల కేంద్రంలోని కోర్టు ఆవరణలో జడ్జి ప్రవీర్ బాంజ్‌దేవ్ మొక్కలు నాటారు. న్యాయవాదులు శ్రీనివాస్, సత్యప్రసాద్, సంతోష్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మంగా బొజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

మోతుగూడెం: మోతుగూడెం ఏపీ జెన్‌కో కార్యాలయం ఆవరణలో సీఈ శ్రీధర్ మొక్కలు నాటారు. ఎస్ఈ వెంకటేశ్వరరావు తదితరులున్నారు.



పెదబయలులో పర్యావరణ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేస్తున్న రేంజ్ అధికారి, సిబ్బంది తదితరులు

రాజవొమ్మంగి: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ అర్జునుడు, సిబ్బందితో కలిసి మొక్క నాటారు. ఎఫ్‌బీఓ మోహన్, రైటర్ మధుబాబు, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

ఎటపాక: మండల కేంద్రంలోని పాల్‌రాజ్ ఇంజినీరింగ్ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ వరలక్ష్మి ,కార్యదర్శి జకరయ్య, అధికారులు మొక్కలు నాటారు. సర్పంచ్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి పద్మావతి, వైస్ ప్రిన్సిపాల్ హథీరాం, సర్వేయర్ దీపిక తదితరులున్నారు.

కూనవరం: మండల కేంద్రంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్‌పురం: రేఖపల్లిలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వాళ్ల రంగారెడ్డి, డీఆర్ఓ అబ్బులు, ఎఫ్‌బీఓలు రమేష్, గౌతమి ,శ్రీరాములు, దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.



ముంచంగిపుట్టులో మొక్క నాటుతున్న ఎంపీపీ సీతమ్మ, ఫారెస్టు అధికారులు, నేతలు



జి.మాడుగులలో మొక్క నాటుతున్న ఏవో అప్పలరాజు, ఫారెస్ట్ అధికారి శ్రీరాములు



ఎటపాక ఇంజనీరింగ్ కాలేజిలో మొక్కలు నాటుతున్న యాజమాన్య సభ్యులు, సిబ్బంది



సీఈ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటుతున్న సీఈ శ్రీధర్



రంపచోడవరంలో మొక్కలు నాటుతున్న సర్పంచ్ బొజ్జయ్య , విద్యార్థులు



రాజవొమ్మంగిలో మొక్క నాటుతున్న అటవీ శాఖాధికారులు



కూనవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న అటవీ సిబ్బంది



రేఖపల్లిలో ర్యాలీలో పాల్గొన్న అటవీ శాఖాధికారులు, విద్యార్థులు

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు



కోరాపల్లిలో గ్రామస్తులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



వన్నాడలో గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



బందపల్లిలోని గ్రామస్తులతో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

జి.మాడుగుల: పార్టీలకతీతంగా, పారదర్శకంగా సంక్షేమ పథకాలను అర్హులందరికీ అమలుచేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలో కోరాపల్లి గ్రామ సచివాలయ పరిధిలో పెద్దజాగేరి, బొడ్డగొంది, గసల్ప, కోరాపల్లి, మగబూరు గ్రామాల్లో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే నిర్వహించారు. గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. కాలినడకను గెడ్డను దాటి గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో 190 గడపలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి యోగ క్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు దేశమంతటా ప్రశంసలు వస్తున్నాయన్నారు. జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివిధ రాష్ట్రాలు అమలుచేయడం హర్షణీయమన్నారు. గ్రామాల్లో తాగునీరు, డ్రైనేజీలు, రోడ్ల తదితర పనులకు నిధులను ప్రభుత్వం మంజూరుచేస్తోందని, పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సమస్యలను తెలుసుకొని, త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మండల సర్పంచ్‌ల ఫోరం మండల గౌరవ అధ్యక్షుడు, అధ్యక్షుడు కిముడు రాంబాబు, ఎస్.రామకృష్ణ, ఎంపీటీసీలు అంగనయిని నానాజీ, గబ్బాడి సన్యాసిదొర, సర్పంచ్‌లు మసాడి రాజులమ్మ, గంగరాజు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి నుర్మని మత్స్యకొండంనాయుడు, కన్వీనర్లు కళ్యాణం, బాలయ్య పడాల్, నాయకులు పెదబాలన్న, కృష్ణారావు, కొండబాబు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

పెదబయలు: మన్యంలో శివారు గ్రామాల్లోనూ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని, మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని మారుమూల గోమంగి సచివాలయం పరిధిలోని వన్నాడ, వంకరాయి గ్రామాల్లో సోమవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో 127 గడపలను ఎమ్మెల్యే పాల్గుణ సందర్శించి, ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరును, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు వన్నడ గ్రామంలో పల్లెనిద్ర చేపట్టానని, గ్రామస్తులు రోడ్డు కోసం విన్నవించారని గుర్తు చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత బంగారుమామిడి నుంచి గాదెపల్లి వరకు, అరడగూడెం నుంచి వన్నాడ వరకు, అరడగూడెం నుంచి వంకరాయి మీదుగా పంగళం వరకు తారురోడ్లు నిర్మించామన్నారు. పాడేరు నుంచి వన్నాడ వరకు ఆర్టీసీ బస్సు సదుపాయం కల్పించామని, ప్రయాణికుల సంఖ్య తగ్గువగా ఉండడంతో ప్రస్తుతం సర్వీసు నిలిచిందన్నారు. అనంతరం గోమంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు.రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని సిబ్బందికి సూచించారు. పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, రికార్డులు తనిఖీ చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా పంచాయతీ అభివృద్ధికి నిధులు మంజూరైనట్టు చెప్పారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు వంతాల ఆనందరావు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కాతారి సూరేష్‌కుమార్, సర్పంచ్ కొర్రా జెట్టో, వైస్ సర్పంచ్ మత్యకొండబాబు, నాయకులు కనకరాజు, పద్మనాభం, బాలరాజు, సత్తిబాబు, అన్నాజీరావు, రాజు, వంతాల జయ, పాంగి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వ హయాంలో ప్రతి ఒక్కరికీ మేలు

రంపచోడవరం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. రంపచోడవరం మండలం బందపల్లి పంచాయతీ పరిధిలో బందపల్లి, కోరుమిల్లి , పెద్దకోరుమిల్లి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో 135 గడపలను ఎమ్మెల్యే ధనలక్ష్మి సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ రైతు సంక్షేమ కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. ఏజెన్సీ పోడు భూములకు పట్టాలు పొందిన గిరిజన రైతులకు రైతు భరోసా అమలు జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో గిరిజనమంతా వైఎస్సార్‌సీపీకి బ్రహ్మరథం పడతారన్నారు. అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అమలు కాని వారికి పథకాలు వర్తింపజేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు పండా వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

భూ రీసర్వే పనుల పరిశీలన



పాతరామవరంలో రీ సర్వేను పరిశీలిస్తున్న జిల్లా సర్వే అధికారి మోహనరావు

గంగవరం : పాతరామవరం గ్రామంలో జరుగుతున్న భూ రీ సర్వే కార్యక్రమాన్ని జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఆఫీసర్ (డిఎస్ఎల్ఓ) వై.మోహనరావు సోమవారం పరిశీలించారు. సర్వే రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు– భూ రక్ష పథకం రీ సర్వే కార్యక్రమం పాడేరు జిల్లాలో వేగంగా సాగుతుందని సిబ్బందిని సూచించారు. నిర్దేశించిన సమయానికి రీ సర్వే పూర్తి చేయాలని, ఇందుకు తగిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. జీపిఆర్ఎస్ సర్వే బృందంతో ఆయన మాట్లాడారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం రైతులతో మాట్లాడారు. భూ రీ సర్వే కార్యక్రమానికి రైతులు సర్వే సిబ్బందికి సహకరించాలన్నారు. ఐఓఎస్ దేవేంద్రుడు, డిఐఓఎస్ నాగభూషణం, సర్వేయర్లు వీరపుదొర, గోపాలకృష్ణ, వీఆర్వోలు పాల్గొన్నారు.

హోంగార్డు మృతికి సంతాపం

నర్సీపట్నం: కొయ్యూరు మండలం బూదరాళ్ల పంచాయతీకి చెందిన పాంగి పెద్దబ్బాయి(42) నర్సీపట్నంలో హోంగార్డుగా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న అతను ఈ నెల 4న విధులు ముగించుకుని ఇంటికి వెళ్లాడు. సాయంత్రం నిద్రలోనే చనిపోయాడు. టౌన్ సీఐ గణేష్, ఎస్సైలు గోవిందరావు, ధనుంజనాయుడు, ప్రసాద్ మృతదేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం



శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

ఎటపాక: మండలంలోని ఆదివాసీ గ్రామం కామన్‌తోగులో సోమవారం గౌరీదేవిపేట పీహెచ్‌సీ వైద్యుడు టి.వి.శేషిరెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, దోమ తెరలు వినియోగించాలని సూచించారు. ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. డాక్టర్ దేవి నాగ్, హెచ్‌వి వాణి, లక్ష్మి, ఏఎన్ఎం భవాని, చిన్ని, సిబ్బంది పాల్గొన్నారు.



అధికారిని సన్మానిస్తున్న వైద్యులు, సిబ్బంది

మోతుగూడెం: మోతుగూడెంలో ఏపీ జెన్‌కో , గ్రేస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. ఏపీ జెన్‌కో సీఈ శ్రీధర్, సర్పంచ్ ఆకేటి సీత , జెన్‌కో అధికారులు పాల్గొన్నారు. అధికారులను పలువురు సన్మానించారు.

గ్రామాల్లో వాలీబాల్ పోటీలు

అనంతగిరి: మండలంలోని కొండిబ పంచాయతీ కేంద్రంలోని సోమవారం వాలీబాల్ టోర్నీని నిర్వహించారు. సర్పంచ్ పున్నమ్మ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో సొంతనిధులతో వాలీబాల్ టోర్నీ నిర్వహించామన్నారు. క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. టోర్నీలో 12 జట్లు పాల్గొనగా, ప్రథమస్థానంలో నిలిచిన తైడ జట్టుకు రూ.10వేలు, ద్వితీయస్థానంలో నిలిచిన షాడ జట్టుకు రూ.5వేలు అందజేశారు. గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.




వాలీబాల్ టోర్నీ విజేత జట్టుకు నగదు అందజేస్తున్న సర్పంచ్ పున్నమ్మ, గ్రామస్తులు

దుంబ్రిగుడ: కంద్రుం పంచాయతీ కేంద్రంలో వాలీబాల్ పోటీలను నేచర్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ బాలరాజు సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు తమ సంస్థ తరపున పోటీలు నిర్వహిస్తున్నామని, విజేతలకు బహుమతులు అందజేయనున్నట్టు తెలిపారు. యువత క్రీడలతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభచాటాలన్నారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా నేచర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. హద్దు, సింహాచలం, సంతోష్, కొండలరావు, కొండప్ప తదితరులు పాల్గొన్నారు.




వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు


ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో సత్తాచాటిన విద్యార్థులు



నాళం శ్రీదుర్గ



లోవకుమారి



మధులిక



శరణ్య



ప్రశాంత్

రాజవొమ్మంగి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్–కం–మెరిట్ స్కాలర్‌షిప్) పరీక్షల్లో ప్రతిభ కనపరిచారు. పాఠశాల నుంచి 25 మంది పరీక్ష రాయగా, ఐదుగురు అర్హత సాధించినట్టు హెచ్‌ఎం శ్రీనివాస్ తెలిపారు. స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించిన వారిలో ఎస్.శ్రీదుర్గ, లోవకుమారి, సత్యసాయి మధులిక, శరణ్య, ఎం.ప్రశాంత్ ఉన్నారు. లాగరాయి, జడ్డంగి జెడ్పీ ఉన్నత పాఠశాలల నుంచి ఇద్దరు చొప్పున స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించినట్టు హెచ్‌ఎంలు సూరారెడ్డి , త్రిమూర్తులు తెలిపారు.

సస్యరక్షణ చర్యలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారి రమేష్

గంగవరం : జీడిమామిడి రైతులు రైతు ఉత్పత్తి సంఘాలలో సభ్యులుగా చేరే విధంగా వ్యవసాయ సిబ్బంది కృషి చేయాలని రంపచోడవరం ఉద్యానవన అధికారి రమేష్ అన్నారు. జడేరు సచివాలయంలో ఉద్యానవన, వ్యవసాయశాఖ అనుబంధ సంస్థలు, జీడిమామిడి రైతులతో సోమవారం సమావేశం నిర్వహించారు. సమావేశానికి మండల వ్యవసాయాధికారి కె.విశ్వనాథ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జీడి మామిడి రైతులు తోటల అభివృద్ధి, సస్య రక్షణ చర్యలు , ప్రభుత్వ పథకాలపై ఉద్యానవన అధికారి రమేష్, అడ్డతీగల వ్యవసాయశాఖ ఏడీఏ సావిత్రి రైతులకు వివరించారు.